తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
15 ఆగస్టు 2024
పేజీలు : 08
Follow :



## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి..

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు పరిష్కరిస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిలో నిర్మించిన గెజిటెట్ అధికారుల కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషకరమన్నారు. భవనం పూర్తి చేస్తేనే ఫలితం ఉంటుందని అన్నారు. జడ్పి కార్యాలయం, పదవి విరమణ చేసిన ఉద్యోగులకు భవనం, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. మన జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలున్నాయని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిగతా 2లో..

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

- **పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ డా.శబరిష్**
- **తంగేడు మైదానంలో బాంబు స్క్వాడ్ బృందాలచే తనిఖీలు**
- **పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు**



**ములుగు బ్యూరో,ఆగస్టు14(జనం సాక్షి):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించడంలో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం బండారుపల్లి నందుగల తంగేడు మైదానంలో జరుపుటకు నిర్ణయించగా ఇప్పటికే భద్రతా పరమైన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.జెండా ఆవిష్కరణకు మంత్రివర్యులు,ఉన్నత అధికార యంత్రాంగం, విద్యార్థులు తల్లిదండ్రులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కానున్నందున జిల్లా ఎస్పీ డా.శబరిష్ పర్యవేక్షణలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ సందర్భంగా బుధవారం రోజున తంగేడు మైదానంలో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ప్రజలు మరియు ఉన్నత అధికారులు వచ్చు ప్రవేశ మార్గాలలో డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటు చేయాలనీ ప్రతి ఒక్కరిని మెటల్ డిటెక్టర్ ద్వారా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అదేశించారు.గురువారం రోజున కార్యక్రమం పూర్తయ్యే వరకు పోలీస్ జాగిలాలతో స్టేజ్ మరియు ప్రజలు కూర్చుండే ప్రదేశాలలో నిరంతరం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, పోలీస్ అధికారులు సిబ్బందించే అడుగడుగునా భద్రత ఏర్పాట్లపై కీలక ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి మహేష్.బి.గితే,ములుగు డిఎస్పి రవీందర్,ములుగు సిఐ శంకర్,తహసీల్దార్ విజయ్ భాస్కర్,ఆర్ఐ ఆపరేషన్స్ సంతోష్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- **కలెక్టర్ వెంకటేష్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి) :** వర్షాకాలంలో వ్యాధులు అధికంగా వస్తున్నాయని ఈ విషయంలో వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ అన్నారు. బుధవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. హాస్పిటల్లో రోగులకు అందుతున్న వైద్యశాల గురించి రోగులతో మాట్లాడారు. డాక్టర్ల పనితీరు, సిబ్బంది వ్యవహార శైలి పై తెలుసులున్నారు. ఆస్పత్రిలో వైద్యులు , సిబ్బంది రోగులపట్ల స్నేహపూర్వంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వం, వ్యాధులపై డిఎంహెచ్ఓ దుకారాంతో చర్చించారు. ఆస్పత్రిలోని గర్భిణీ స్త్రీలు ఉండే వార్డులు, ల్యాబ్, ఫార్మసీ గదులను పరిశీలించారు.

## దేశభక్తి గీతం పాట ఆవిష్కరణ



- **ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**దస్తురాబాద్ ఆగస్టు 14 (జనంసాక్షి):** బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఎంపీపీ సింగరి కిషన్ రాసిన దేశభక్తి పాటను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిషన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చేతుల మీదుగా పాటను ఆవిష్కరణ చేపించాలని గత కొన్ని రోజులుగా అనుకుని, స్వాతంత్ర దినోత్సవం కి ముందుగా ఈ పాటను ఆవిష్కరించే విదంగా తాను ఈ పాటను మలిచి రాసాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినరసింహస్వామి ఆలయ పూజారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటాం

- **జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

2








# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి..

కొడవటంచ ఆర్చి నుండి చల్లగరికే వరకు రహదారి నిర్మాణానికి రూ. 90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కొడవటంచ దేవాలయం అభివృద్ధి కి రూ.12 కోట్ల 15 లక్షల మంజూరు చేసినట్లు తెలిపారు. 3వ విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 18 వేల కోట్ల రైతు రుణ మాఫీ చేస్తున్నామని అన్నారు. 4,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు చెల్లించాల్సిన వివిధ రకాల నిధులు రూ.60 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని సమస్యలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మనం చేసిన పనుల్లో శ్రమ, కష్టం, ఉండాలని, అభివృద్ధిలో భూపాలపల్లి ముందుండాలని అన్నారు. 171 సర్వే నంబర్లోని 774 ఎకరాలు అటవీభూమిని తీసుకుని అటవీ శాఖకు వేరే చోట భూమి ఇప్పించి అభివృద్ధి చేయాలని సిఎం ను కోరినట్లు తెలిపారు. వచ్చిన నిధులతో మన జిల్లాలో అభివృద్ధి మార్కు కనపడాలని అన్నారు. అధికారులు మీరు పని చేయండి, నిధులు తెచ్చే బాధ్యత నాది అని అన్నారు. పదవులు వద్దని అభివృద్ధి కావాలని అడిగినట్లు తెలిపారు. ప్రజల ఆస్తుల దుర్వినియోగం కానివ్వమని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి తోడుగా అండగా నిలవాలని అన్నారు. పెన్షనర్లకు భవనం మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడం కోసమే మనందరం పని చేయాలని తెలిపారు. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యతను నేను తీసుకుంటానని అన్నారు. మీతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. గెజిటెడ్ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని అన్నారు. అన్నివర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టిజిఓ కమ్యూనిటీ భవనం నిర్మించుకోవడం చాలా సంతోషమని అన్నారు. ఉద్యోగులు ఏదేని సమస్య వస్తే తన దృష్టికి తేవాలని అన్నారు. అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. గెజిటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పనిచేసినప్పుడే ఉద్యోగులకు గౌరవం ఉంటుందన్నారు. ఉద్యోగస్తులు సమిష్టిగా పని చేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా గెజిటెడ్ సంఘానికి కమ్యూనిటీ హాలు లేదని మొట్ట మొదటగా భూపాలపల్లి జిల్లాలో నిర్మించుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. గెజిటెడ్ భవనం నిర్మించుకున్న జిల్లాగా పేరుగాంచినట్లు తెలిపారు. అభివృద్ధిలో కీలకపాత్ర ఉద్యోగస్తులదేనని అన్నారు. బిల్డింగ్ నిర్మాణంలో ఈ జిల్లా అధ్యక్షులు శామ్యూల్ కృషి తనకు మొదటినుంచి తెలుసునని కాబట్టి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు, వారి కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఈ జిల్లా దిన దినాభివృద్ధి సాధిస్తుందని అన్నారు. హక్కులు, స్వేచ్ఛలతో బయటకు వచ్చామని అన్నారు. నేడు స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నామని ఏలూరు శ్రీనివాసరావు తెలిపారు. గత ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ఉద్యోగుల హక్కుల కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఉద్యోగులకు తాత్కాలిక వసతి కొరకు అదనంగా గదులు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. 60 లక్షలు రూపాయలు అవసరం ఉందని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో సంఘం భవనం ప్రథమంగా నిర్మించుకోవడం జరిగిందని అభినందించారు. అన్ని సంఘాలతో చర్చించి ఉద్యోగుల సమస్యలపై పోరాడతామని అన్నారు. పెండింగ్ డిఏ లు మంజూరు చేయాలని అన్నారు. ఆగస్టు 15 తరవాత ఉద్యోగుల సమస్యలపై సిఎం షెడ్యూల్ ఇస్తామన్నారని తెలిపారు. సరియైన పిఆర్ సి ఇవ్వాలని, గత ప్రభుత్వం సంఘాలను విచ్ఛిన్నం చేసిందని, అన్ని ఉద్యోగుల సంఘాలతో సమస్యల పరిష్కారానికి జెఏసి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 సంవత్సరాలు నోరు విప్పలేక పోయామని, 317 ద్వారా ఉద్యోగుల బదిలీలు అశాస్త్రియంగా చేశారని అన్నారు. 6 సంవత్సరాల తరువాత సాధారణ బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. తెచ్చుకున్న తెలంగాణలో గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగులకు అన్యాయం జరిగిందని అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వాలకు అనుకూలమని, రాజకీయాలకు కాదని అన్నారు. అన్ని జిల్లాలో మన సంఘం భవనాలు, సొసైటీలు ఏర్పాటు చేస్తామన్నారు.

## ప్రభుత్వం పేదలకు అండగా నిలబడుతుంది

- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**దస్తురాబాద్ ఆగస్టు 14 (జనంసాక్షి):** నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పథకం అండగా నిలుస్తోందని, పేషంట్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా 11 మంది లబ్ధిదారులకు 3,30,000/- లక్షల విలువలు గల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం వల్ల పేద ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఆపద సమయంలో పేషంట్ ఆపరేషన్ కు అయ్యే ఖర్చును సీఎంఆర్ఎఫ్ తక్షణ సహాయం కింద ఎల్ఓసీ ద్వారా నిధులను మంజూరు చేయడం జరుగుతుందోన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఇంటితో పాటు ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో మొక్కలను నాటాలన్నారు.చెట్లను పెంచితేనే మానవ మనుగడ సాఫీగా సాగుతుందని తెలిపారు. టైర్లలో కొబ్బరి చిప్పలలో, ట్యాంకులలో నిరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, కలరా లాంటి వ్యాధుల బారిన పడతామని, ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**మహదేవపూర్ ఆగస్టు 14 (జనం సాక్షి)** : మృతిని కుటుంబాన్ని పరామర్శించిన మండల పాత్రికేయులు. మహదేవపూర్ మండల కేంద్రంలో సూరారం గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ తూటిచర్ల దుర్గయ్య తండ్రితూటిచర్ల పెద్ద లక్ష్మయ్య అనారోగ్యముతో బాధపడుతూ మృతిచెందగా గురువారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన మహదేవపూర్ మండల పాత్రికేయులు హాజరై మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చి పరామర్శించినారు.

## గుండెపోటుతో రైతు మృతి



**చిట్యాల ఆగస్టు 14 (జనంసాక్షి)** : మండలంలోని దూత్ పల్లి గ్రామానికి చెందిన పులి లింగన్న( 49) బుధవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందాడు. కాగా మంగళవారం తనకు ఉన్న వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి పొలం పనులు చేసుకొని ఇంటికి వచ్చి అన్నం తిని పడుకున్నాడు ఈ క్రమంలో అతనికి ఒక్కసారి గా గుండె నొప్పి లేస్తుందని కుటుంబ సభ్యులకు చెప్పడం తో హాస్పిటల్ కి తీసుకుపోదాం అనుకునే సమయం లోనే గ్రామంలో ఉన్న డాక్టర్ వచ్చి చూసే సరికి చనిపోయాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మహదేవపూర్ ఆగస్టు 14 (జనంసాక్షి) :** సూరారం గ్రామానికి చెందిన మనతెలంగాణ రిపోర్టర్ తూడిచెర్ల దుర్గయ్య తండ్రి తూడిచెర్ల పెద్ద లక్ష్మయ్య . ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు. శ్రీనుబాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామ శాఖఅధ్యక్షులు చల్లరమేష్ రెడ్డి గురువారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని మృతుని కుటుంబాని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు తులసి మహేష్, మాజీ సర్పంచి చుక్క మల్లయ్య, సీనియర్ నాయకులు ఓడేటి రాజిరెడ్డి. రత్న రాజిరెడ్డి చల్ల మహేష్, జిల్లెల నాగరాజు, కావేటి రాజేశం, నాగుల అశోక్,మాజీ వార్డు సభ్యులు సంధ్య.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హిందువులారా మేల్కొనండి..

### బంగ్లాదేశ్లో హిందువుల పై దాడి నిరసించండి

### బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 14 (జనం సాక్షి) :** బంగ్లాదేశ్ లో హిందువులపై మహారణకాండ కు హిందూ సంరక్షణ సమితి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన సభలో పలు హిందు పరిరక్షణ కమిటీలతో, పలు హిందూ ధార్మిక సంస్థల పెద్దలతో, బ్రాహ్మణ సంఘాలతో కలిసి పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అనంతరం మాట్లాడుతూ...ఆగస్టు 5న బంగ్లాదేశ్లో ఏర్పడిన మూడు రోజుల గందరగోళం మరియు అరాచకాలలో, హిందువులపై లక్షిత దాడులు 200కి పైగా జరిగాయి మరియు అనేక లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయి. బంగ్లాదేశ్ లో 6 శాతం నుంచి 7 శాతం కు హిందువుల సంఖ్య తగ్గిపోయింది. ఇప్పుడు జరిగేటువంటి అల్లరిలో ముఖ్య కారణం 1971 లో దేశం ఏర్పాటు కోసం పోరాడిన అమరులైన వారికోసం 30% రిజర్వేషన్ కోసం ఆ దేశ ప్రధాని కేటాయించడం ద్వారా అక్కడ అల్లర్లు చెలరేగాయి. ఆ ప్రధానమంత్రి రిజర్వేషన్లు వ్యతిరేకిస్తున్నటువంటి వాళ్లతో చర్చించి 5 శాతం కు తగ్గించారు. అయినా కానీ ఈ అల్లర్ల లో జమాతే ఇస్లామిక్ ఆల్ వంటి టెర్రరిస్టు గుంపులు పాల్గొని హిందువుల మీద, హిందూ మందిరాల మీద ఆకృత్యాలు జరుపుతున్నారు, ఈ ఆకృత్యాలలో సుమారుగా 800 మంది హిందువులు 205 స్థలాలలో మందిరాలపై దాడి చేశారు. మన ముఖ్యమైన డిమాండ్ ఈ యొక్క భారత ప్రభుత్వం బంగ్లాదేశ్లో జరిగేటువంటి హిందువులపై అలిచివేతలో వ్యతిరేకిస్తూ చర్యలు తీసుకోవాలని మరియు ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు ఈ బంగ్లాదేశ్లో జరుగుతున్నటువంటి మారణ హోమాన్ని ఖండించు తగు చర్యలు తీసుకోవాలి మరియు హిందువులందరూ సంఘటితమై వారి వారి గ్రామాలలో బస్తీలలో ఇటువంటి నిరసన కార్యక్రమాలు చేయడం ద్వారా బంగ్లాదేశ్ లో ఉన్నటువంటి హిందువులకు మనము మద్దతుగా నిలవాలని కోరారు.

## మధ్యాహ్న భోజన వంటలో కోడిగుడ్లు వడ్డించడం సాధ్యం కాదు

### వంట కార్మికులను తొలగించకుండా జిఓ విడుదల చేయాలి: ఏఐటియుసి



**వెంకటాపూర్ (రామప్ప) ఆగస్టు14 (జనం సాక్షి):** వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వంట కార్మికుల సమావేశం లో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులకు వంటలు చేస్తున్న వంట కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలకు, మార్కెట్లో పెరిగిన ధరలకు చాలా వ్యత్యాసం ఉన్నందున సరుకులు కోడిగుడ్లు కొనాలంటే చాలా నష్టాలు వస్తున్నాయి అన్నారు ప్రధానంగా కోడిగుడ్లు ఒక దానికి ప్రభుత్వం రూ.5లు,చెల్లిస్తుంటే, మార్కెట్లో రూ.7 కు లబిస్తుంది. అంటే ఒక్క గ్రుడ్డు పైన రూ,,2 నష్టపోవలసి వస్తుంది అన్నారు.అలాగే అన్ని నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిపోయినందున సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలని లేదా మెనూ చార్జీలు తరగతి తో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ 25 చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రధానంగా కోడిగుడ్లు మాత్రం వడ్డించడం సాధ్యం కాదు అన్నారు అందుకే ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాశాఖాధికారులు,అలాగే జిల్లా విద్యాశాఖాధికారులు ఈ విషయం పై ఆలోచన చేసి వంట కార్మికులు నష్టపోకుండా కోడిగుడ్ల విషయంలో వెసులుబాటు కల్పించాలని కోరారు. వంట కార్మికులకు మాత్రం కోడిగుడ్లు వడ్డించడం సాధ్యం కాదు అన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య,తోట సంపత్,తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జనగాం శోభ,సంగు పోశమ్మ,,చీకుర్తి లక్ష్మి,చీకుర్తి ప్రమీళ, మునిగాల రమ,నూనె రాజేశ్వరి,నార్లగిరి సరిత పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలి

- యూనివర్సిటీకి కేంద్రం బడ్జెట్ కేటాయించాలి
- గిరిజన యూనివర్సిటీకి కేటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ బృందం

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 14(జనంసాక్షి) :** తెలంగాణకు కేటాయించిన గిరిజన యూనివర్సిటీపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ స్థలాన్ని ఏఐఎస్ఎఫ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన గిరిజన యూనివర్సిటీ పనులు




ఇప్పటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటి వరకూ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. తమ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే, ఉన్నత విద్యలో అవకాశాలు వస్తాయని, తమ బతుకులు బాగు పడతాయని ఆశించిన వారి ఆశలు అడియాశలు అయ్యాయని విమర్శించారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీకి గిరిజనుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని, లేదంటే సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొత్కు ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి.సాగర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, గోలి లావణ్య, గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం

**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14 (జనంసాక్షి) :** మండలం లోని సముద్రాల గ్రామంలో శ్రీ మహంకాళీ అమ్మవారి దేవాలయం నిర్మాణ శంకుస్థాపన కార్యక్ర మంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా కడియం శ్రీహరి పూజా కార్యక్రమాల అనంత రం మహంకాళీ అమ్మవారి దేవాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4 కిలోల వెండి చోరీ

**చెన్నరావు పేట, ఆగస్టు 14 (జనంసాక్షి) :** తిమ్మరాయని పహడ్ గ్రామంలో ఏటుకూరి ప్రవీణ్ అను వ్యక్తి ఇంట్లో దొంగతనం జరిగింది.వీరి కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో ఉంటారు.6వ తేదీన హైదరాబాద్ వెళ్ళి మంగళ వారం వచ్చి చూడగా ఇళ్లు తలుపులు పగల గొట్టబడి ఉన్నాయి.లోనికి వెళ్ళి చూడగా వారికి సంబంధించిన సుమారు 4కేజీ ల వెండి ( 2 లక్షల విలువ) వస్తువులు దొంగిలించబడినాయి. బుధవారం ఉదయం దరఖాస్తు ఇవ్వగా దర్యాప్తు వేగవంతం చేయడం జరిగిందని ఎస్ ఐ అరుణ్ కుమార్ తెలిపారు.

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చెన్నరావుపేట, ఆగస్టు 14 (జనంసాక్షి) :** మండలం లోని లింగాపురం గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్ మాట్లాడుతూ గ్రామ దేవత పోచమ్మ తల్లీ ఆశీస్సులు గ్రామ ప్రజల పైన ఉండాలని,పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, చిన్నగురిజాల మాజీ సర్పంచ్ అమిరెడ్డి అనిత, శంకర్,మాజీ ఉప సర్పంచ్ రాగిరి కమలాకర్,పిపిసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూదెలు,ఎలుగోయా అశోక్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, గొట్టేశివన, ఇందూరి రాజు, అమిరెడ్డి కర్ణాకర్,ముత్యాల శ్రీనివాస్, వెంగళదాసు రామ్మూర్తి, బొంత రాజు, మామిండ్ల రాజు, నామోజు రాజు,నరిగే చిన్న కుమారస్వామి,కడిదెల రాజుకుమార్,చిన్నాల రవి,చిన్నాల సతీష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాయి గొత్తి కోయగూడెంలో హెల్త్ క్యాంపు



**ఏటూరునాగారం, ఆగస్టు 14(జనంసాక్షి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు కొండాయి వైద్య అధికారి డా హెచ్ ప్రణీత్ కుమార్ కొండాయి గొత్తి కోయగూడెంలో హెల్త్ క్యాంపు మరియు హౌస్ టూ హౌస్ ఫీవర్ సర్వే చేశారు. ఇందులో భాగంగా హెల్త్ క్యాంపు మరియు ఇంటి ఇంటికి తిరిగి ఫీవర్ సర్వే చేయడం జరిగింది. 45మంది మందులిచ్చారు. ఇందులో ఇద్దరికి మలేరియా పరీక్షలు చేయగా ఈ పరీక్షలో నెగెటివ్ రిపోర్ట్ వచ్చింది వారికి తగిన మందులు పంపిణీ చేయడం జరిగింది, గర్భిణీ స్త్రీ లను చెక్ చేసి ఆహారం మరియు పరిశుభ్రత గురించి చెప్పడం, ప్రజలకు వేడి చేసిన నీరు కాచి త్రాగమని సూచనలు ఇవ్వడం జరిగింది, ఇందులో భాగంగా నీరు నిలవ ఉన్న చోట డ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ రావు, ఏఎన్ఎం సమ్మక్క, ఆశా వర్కర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా బోనాల సంబరాలు...



**పెద్దవంగర ఆగష్టు 14(జనం సాక్షి ) :** బుధవారం మండల వ్యాప్తంగా బోనాల ఉత్సాహాలు భక్తులు ముత్యాలమ్మ తల్లికి భక్తి శ్రద్ధతో అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. పాడి పశువు పంటలు చల్లంగా చూడు తల్లి అమ్మవారిని భక్తులు వేడుకున్నారు.

## గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరాలు

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 14(జనం సాక్షి) :** మారుమూల గిరిజన గ్రామంలో పారిశు ధ్య పనులు చేపట్టాలని ఎం.ఎల్.హెచ్.పి వైద్యాధికారి డాక్టర్ అజ్మీర జ్యోతి అన్నారు. మన గ్రామం-మన ఆరోగ్యం అన్న భావనతో గ్రామంలో యువత ముందుకు రావాలని కోరారు.బుధవారం నాడు గిరిజన గ్రామాల్లో విస్తృతంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.సుడిబాక తోగుబోరు పలు గిరిజన గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.అనంతరం గ్రామంలో ఇంటింటికి వెళ్లి సుమారు 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 15 మందికి రక్త నమూనాలు సేకరించి రక్త పరీక్షలు చెయ్యగా వారికి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. డెంగీ,మలేరియా,టైఫాడ్ వైరల్ జ్వరాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా డెంగీ వస్తే తలనొప్పి, కీళ్లు,



కండరాలు నొప్పి, వాంతులు, చర్మం దద్దుర్లు కనిపిస్తాయని, ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే అశ్రద్ధ చేయకుండా వైద్యులను సంప్రదించాలని గ్రామస్తులకి సూచించారు.అనంతరం గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఆశ వాలంటర్స్ లక్ష్మి,జానకమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ రూరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పరిశుభ్రత కార్యక్రమం

**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 14 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ రూరల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో బుధవారం పరిశుభ్రత కార్యక్రమం లో భాగంగా పరిసరాల పరిశుభ్రత కోసం చెత్తాచెదారం తొలగించారు. అదేవిధంగా చాలా నెలలుగా గడ్డి, పనికిరాని చెట్లు పెరిగి దోమలు క్రిమి కీటకాలు పెరిగి అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన నూతనంగా కార్యాలయానికి బదిలీపై వచ్చిన సబ్ రిజిస్ట్రార్ సైదులు పరిశుభ్రంగా ఉండేలా చేయించారు. అంతేకాకుండా ఆఫీసుకు రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్రజల కోసం అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా తగిన ఏర్పాట్లు చేశారు.



# గౌడ కులస్తులకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తాను

- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 14 (జనం సాక్షి) :** ఉర్సు, కరీమాబాద్ గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ పథకం ఇళ్లు మంజూరు చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. బుధవారం ఉర్సు ఎల్లమ్మ తాళ్ల మండువా వద్ద ఉర్సు, కరీమాబాద్ గౌడ కులస్తులు, 102 చిరుకదారులకు గౌడ కులానికి స్థలాల లాటరీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వయంగా లాటరీ తీసి గౌడ కులస్తులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కొండా మురళీధర్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, గౌడ కులం సమస్యల పరిష్కారానికి నా వంతుగా ముందు ఉంటానని చెప్పారు. 80 గజాల సొంత స్థలంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టించే బాధ్యత నాదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్లు బత్తిని వసుంధర, నాగపూరి శోభ, నాగపూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు, గౌడ సంఘం పెద్దలు మండా వెంకన్న గౌడ్, బత్తిని హరిప్రసాద్, బత్తిని అఖిల్, బత్తిని రాజు, నాగపూరి భిక్షపతి, బలరాం, గొడిశాల వెంకన్న, నాగపూరి రాజు, మదారి సుధాకర్, బత్తిని శ్యామ్, బత్తిని రమేష్, గట్టు రమేష్, ప్రవీణ్, గౌడ కులం పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చారిగాం రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని చారిగాం గ్రామ రైతులకు బుధవారం జలజీవిక స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేయ బడ్డాయి .చారిగాం గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున కూరగాయల సాగును చేస్తున్నారు. దీంతో వారికి ఆర్థికంగా చేదోడును అందించడంలో భాగంగా నాణ్యమైన, మేలు రకంకు చెందిన 24 రకాల కూరగాయల విత్తనాలను రైతులకు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గంట సతీష్ , కాయితోజు శ్రీనివాస్, నందకిషోర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ చట్టారే పోశెట్టి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన కౌన్సిలర్లు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి)**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమస్యను కౌన్సిలర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ షేక్ దస్తగిర్ ఆధ్వ ర్యంలో పలువురు కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ను కలిసి కార్మికుల డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా కార్మికులకు సంబంధించిన 4 నెలల పెండింగ్ జీతాల చెల్లింపు, రు.2 కోట్ల పిఎఫ్ చెల్లింపు, ఈఎస్ఐ అంశాలపై కలెక్టర్ ను కలిసి వివరించినట్లు మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిర్ తెలిపారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కౌన్సిలర్లు వనమాల రాము, కీర్తి శ్రీనివాస్, మెహబూబ్, వసీం, జూపాక మదన్, ఎల్లేష్ లు ఉన్నారు.

## హిందువులపై జరిగిన దాడికి నిరసనగా బంద్ విజయవంతం



**నెరడిగొండఆగస్టు14(జనంసాక్షి)**బం గ్లాదేశ్‌లోహిం దువుల పైజరుగుతున్న అత్యాచారాలకు ,ఆల యాలపై దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించిన మండల బంద్ కు అన్ని వ్యాపార సముదాయాలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సం పూర్ణ బంద్ పాటించాయి. ఉదయం నుండే అన్ని దుకాణాలు బంద్ పాటించడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అనంతరం బంగ్లాదేశ్ దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కాంక్షిస్తూ మౌనవ్రతం పాటించి మహా వహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహన ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

### విషయం తెలుసుకుని వెంటనే స్పందించిన ఎస్సై తిరుపతి

### గాయపడ్డ వ్యక్తిని దగ్గరుండి అంబులెన్సు ఎక్కించిన ఎస్సై



**బయ్యారం, ఆగష్టు14(జనంసాక్షి):**బయ్యారంలో రెండు బైకులు ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి తలకు బలమైన గాయమైంది.బుధవారం మధ్యాహ్నం సమయంలో రాములు అనే వ్యక్తి ప్రాథమిక వ్యవసాయ కేంద్రం (సొసైటీ)నుండి యూరియా బస్తాలు తీసుకొని వస్తుండగా రామాలయం గుడి ప్రాంగణంలో సంతులాల్ పోడు తండా నుండి వస్తున్న వ్యక్తి వేగంగా వెనుక నుండి వచ్చి ఢీ కొనడంతో సంతులాల్ పోడు తండా కు చెందిన వ్యక్తి తలకు బలమైన గాయమై అపస్మారకస్థితిలో వెళ్లగా విషయం తెలుసుకుని హుటాహుటిన ఘటనస్థలికి చేరుకున్న బయ్యారం ఎస్సై తిరుపతి గాయపడ్డ వ్యక్తిని 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించిన విషయాలను ఆరా తీసిన ఎస్సై పూర్తి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## విప్లవోద్యమానికి మల్లికాంబ సేవలు మరువలేనివి



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 14 (జనం సాక్షి)** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు మాతృమూర్తి సంతాప సభ ఈరోజు , ఖిలా వరంగల్ పడమరకోటలో జరిగింది. ఈ సంతాప సభకు న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ , 1977 సంవత్సరంలో ఎమర్జెన్సీ వేసిన తర్వాత అటవీ, గ్రామాల విప్లవోద్యమ నిర్మాణమే కాక పట్టణ ప్రాంతాల్లో కూడా విప్లవ ప్రజా సంఘాల నిర్మాణం చేపట్టాలని నాటి చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలోని విప్లవ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ నగరంలో ప్రజా సంఘాల నిర్మాణం చేశారని అందులో విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్ యు లో బండి కోటేశ్వరరావు పనిచేశారని వారు తెలిపారు కోటేశ్వరరావు తల్లి బండి మల్లికాంబ తన నలుగురు కొడుకులు విప్లవ ప్రజా సంఘాలలో పనిచేస్తున్న క్రమంలో ఆమె కూడా పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంతో వారికి సహకరించారని వక్తలు పేర్కొన్నారు .కొడుకులను పోలీసులు అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపితే విడుదలైన తర్వాత ఎదురు వెళ్లి స్వాగతం పలికారని వారు గుర్తు చేశారు, అమ్మ మల్లికాంబ సేవలు ఆదర్శంగా తీసుకోవాలని వారు తెలిపారు . సభలో మాట్లాడిన వారిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చిన్న చంద్రన్న పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు రంజిత్ సిపిఐ ఎంఎల్ నాయకులు బైరబోయిన ఐలయ్య ఏపీటీఎఫ్ నాయకులు గుర్రాల వెంకటేశ్వర్లు ప్రముఖ అభ్యుదయ కవి గాయకులు యోచన కొల్లూరి యోగానంద్ నలిగంటి చంద్రమౌళి ప్రజా సంఘాల నాయకులతో పాటు నాటి ఉద్యమ సహచరులు కార్యకర్తలు పాల్గొన్నారు, శుభ ప్రారంభానికి ముందు అమ్మ మల్లికాంబ చిత్రపటానికి చిన్న చంద్రన్న పూలమాలవేయగా హాజరైన వారు అమ్మను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## ప్రజా పాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### రైతు సంఘటిత సొసైటీ వలన సార్థకత



**రేగొండ,ఆగస్టు 14,(జనం సాక్షి)**కాంగ్రెస్ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలనతో లబ్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొం డ మండలంలో ఎమ్మెల్యే గండ్ర విస్తృతంగా పర్యటిం చారు. ముందుగా రేగొండ మండల కేంద్రంలోని పరకాల – భూ పాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఎస్.ఎస్ అగ్రిమాల్ చైర్మన్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు కార్యాలయాన్ని ఎమ్మెల్యే ముందుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏకకాలంలో రైతులకు రూ .రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. అనంతరం రైతులకు ఉచిత మందుల పంపిణీ, గుర్తింపు కార్డు, వివిధ పంటల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సుప్రసిద్ధ కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజే శారు. అనంతరం కాకర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ పునఃప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకర్లపల్లి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పొనగల్లు గ్రామం వరకు రూ. 150 లక్షలతో బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, పి ఎస్ సి ఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ జి కిష్టయ్య, ఉమ్మడి జిల్లాల మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ జిల్లా నాయకుడు మోడం ఉమేష్ గౌడ్, సీనియర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జలపతిరావు, శాస్త్రవేత్త ఉమారెడ్డి, తాసిల్దార్ శ్వేత, పంచాయతీ ఎంపీఓ గడ్డం రాంప్రసాదరావు, గిద్దావరి జూపాక నరేష్ కుమార్, డైరెక్టర్లు ఏనుగు రవీందర్ రెడ్డి, బల్గూరి రాజేశ్వరరావు, లింగంపల్లి బాబు రావు, లింగంపల్లి ప్రసాద్ రావు, రేగొండ మాజీ ఎంపీటీసీ మైస సుమలత బిక్షపతి, మాజీ ఎంపిటిసి పట్టెం శంకర్, ఎన్ఎస్ఆర్ అధినేత నాయినేని సంపత్ రావు , రేగొండ మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ రవి, రేగొండ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రమౌళి గౌడ్, జగ్గయ్యపేట మాజీ ఎంపీటీసీ దుగ్యాల సునీత రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ పాత పెల్లి సంతోష్, ఉప సర్పంచ్ రాజు, కాంగ్రెస్ నాయకుడు మట్టికే సంతోష్,జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్, అమ్ముల సదానందం, అమ్ముల రాజయ్య, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సుల్తాన్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కానుగుల తిరుపతి గోరి కొత్తపల్లి మాజీ సర్పంచ్ సూదనబోయిన ఓం ప్రకాష్,జిల్లా నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి,యూత్ నాయకులు పున్నం ప్రవీణ్, ముదురుకోళ్ల తరుణ్, సత్తాన్న యువసేన సురేందర్ , వివిధ మండల్ నాయకులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఉరుసులో పోచమ్మ బోనాల సందడి



**వరంగల్ ఈస్ట్, ఆగస్టు 14 (జనం సాక్షి)** పవిత్ర శ్రావణమాసం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఉరుసులో బుధవారం పోచమ్మ బోనాల సందడి నెల కొంది.స్థానిక కుమ్మరి వాడలోని కుమ్మర కులస్తులు బోనాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా కుమ్మర మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తిశ్రద్ధలతో పోచమ్మ దేవాల యానికి వదిలారు.అదేవిధంగా శివసత్తులు తమ నృత్యాలతో తమ భక్తిని చాటారు.కుమ్మరి వాడ లోని గాంధీ విగ్రహం నుండి కరీమాబాద్ పోచ మ్మ దేవాలయం వరకు బోనాలతో డప్పు చప్పుళ్లతో కదిలారు. అక్కడ అమ్మవారికి బోనాలు సమర్పించారు.తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆవునూరి బిక్షపతి, ఆవునూరి రామ్మూర్తి, కుమారస్వామి, నాగరాజు, రాము, కందికొండ కుమారస్వామి, చల్వారి రమేష్, ఆవు నూరి కుమారస్వామి, యాదగిరి, పాలడుగుల నరేష్,బత్తిని వసుంధర, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

## ప్రజల్లో దేశ భక్తి నీ నింపడమే ఏకైక లక్ష్యం
## బీజేపీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్




**భీమదేవరపల్లి:ఆగస్టు14(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో బుధవారం ఎస్ ఆర్ టి జూనియర్ కాలేజ్.మోడల్ జూనియర్ కాలేజ్ స్టూడెంట్స్ తో జాతీయ జెండాలను పట్టుకొని ప్రజా గ్రంధాలయం నుండి అంబేద్కర్ వరకు ర్యాలీ నిర్వహి ంచారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి జనగణ మన జాతీయ గీతం ఆలాపన తో ముగిసింది.ఈ భాగంగా బిజెపి మండల అధ్యక్షుడు లో పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ మాట్లాడుతూ ఈ దేశ స్వతంత్రం కోసం ఎంతోమంది ప్రాణాలు అర్పించి ఈ దేశాన్ని కాపాడింద్రు.సర్దార్ వల్లభాయ్ పటేల్ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ లాంటి మహొన్న తలు స్వతంత్ర సమరయోధులు తమ ప్రాణాలకు తెగించి కొట్లాడిన వారిని స్మరించుకోవడం జరిగింది అన్నారు. భీమదేవరపల్లి మండలంలో జాతీయ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడానికి ఉపయోగ పడతాయని సంతోషించారు. దేశ స్వాతంత్రం కోసం ఆనాటి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అశువులు బాసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు. ఈరోజు మనం స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామంటే దానికి ఆనాడు స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులే కారణమని ఉద్ఘాటించారు.ప్రతి ఒక్కరూ స్వాతంత్రం కోసం అమరులైన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని కోరారు. ఆగస్టు 15వ తేదీ రోజున ప్రతి ఒక్కరూ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి జాతీయ భావాన్ని వ్యక్త పరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గసి ంగ్, మాచర్ల కుమార్,గండు సారయ్య,ఊసకోయిల కిషన్, శ్రీరా మోజు శ్రీనివాస్,మ్యాకల రాజు,తీగల రాజు,పిల్లి రవీందర్,అయిత సాయి, రాణా ప్రతాప్, శనిగరపు ఐలయ్య, మల్లారెడ్డి,సంపత్,గద్ద రాజేందర్, సింగం రాజేందర్,వికాస్, వీరన్న,సోప్పరి నవీన్, ఉదయ్,పొన్నం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ

## గోవిందరావుపేట మండల కమిటీ అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం



**ములుగు బ్యూరో,ఆగస్టు14(జనం సాక్షి):**-జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) గోవిందరావుపేట మండల కమిటీ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమ కారులు సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం అయ్యారు.ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులను అందించినట్లు ఎన్నికల కన్వీనర్ కోడిపాక రవి తెలిపారు.ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా నియమితులైన సన్నగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, బొచ్చు రాజేందర్,జిల్లా ఎన్నికల కన్వీనర్ కొడిపాక రవి, జిల్లా నాయకురాలు గోపు స్వరాజ్య లక్ష్మి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్హెచ్ఆర్సి) రాష్ట్ర, %శ్రీ%జిల్లా కమిటీల ఆదేశాల మేరకు నిస్వార్ధంగా, నిజాయితీగా సేవ చేస్తానని వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. త్వరలో పూర్తి మండల కమిటీతో పాటు గోవిందరావుపేట మండలంలోని అన్ని గ్రామ కమిటీల నియామకం పూర్తి చేస్తానని అన్నారు. గోవిందరావుపేట మండల అధ్యక్షులుగా సన్నగుండ్ల వెంకటేశ్వర్లు నియామకం పట్ల పలువురు సామాజిక ఉద్యమకారులు, పలు కుల,ప్రజా సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**వరంగల్ బ్యూరో, ఆగస్టు 14 (జనం సాక్షి)** నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిష నరేట్ కార్యాలయములో నూతన భవన ం లో ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ వెల్ఫేర్ కన్స్యూమర్ స్టోర్స్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ప్రారంభించారు. ఆతి తక్కువ ధరలకు నిత్యావసర వస్తువులతో పాటు ఇతర గృహోపకరణాలను వరం గల్ కమిషనరేట్ పోలీసు లకు విక్రయించడం జరుగుతొంది. ఈ స్టోర్స్‌యందు ఎక్కువ వస్తువుల విక్రయాలు కోనసాగుతుండదంతో మరిన్ని అదనపు నిత్యవసర వస్తువులను ఏర్పా టుకు అవసరమైన అదనపు కొసం నూతనంగా భవనంలోకి పోలీస్ వెల్ఫేర్ కన్స్యూమర్ స్టోర్స్‌ను తరలించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ పోలీస్ వెల్ఫేర్ కన్స్యూమర్ స్టోర్స్ నుండి వస్తువుల తొలి కొనుగొలు చేసి వస్తువుల విక్రయాలను ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులను తక్కువ ధరలకు పోలీస్ సిబ్బందికి అందించడమే వెల్ఫేర్ కన్స్యూమర్ స్టోర్స్ ప్రధాన లక్ష్యమని, రానున్న రోజుల్లో సిబ్బందికై సంక్షేమ కార్యక్రమాలను నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారుఈ కార్యక్రవ ఎములో అదనపు డిసిపిలు సంజీవ్, సురేష్కు మార్, ఏసిపిలు అనంతయ్య, విజయ్ కుమార్, ఆర్.ఐలు సతీష్, స్పర్జన్‌రాజ్, శ్రీధర్, శ్రీనివాస్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్‌కుమార్, స్టోర్స్ ఇంచార్జ మధు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌తో పాటు స్టోర్స్ సిబ్బంది ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



# ఘనంగా పోచమ్మ బోనాల పండుగ



**నల్లబెల్లి ఆగస్టు 14 (జనం సాక్షి):** మండలంలోని నారక్కపేట గ్రామంలో పోచమ్మ బోనాల పండుగ బుధవారం ఘనంగా జరిగింది. గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకొని శివసత్తుల పూన కాలతో డప్పు సప్పుల్లా నడుమ పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. చీరే సారే, పసుపు కుంకుమ నైవేద్యం సమ ర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గొర్రె పొట్టేల్లు, కోళ్లను పోచమ్మ తల్లికి బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. చల్లంగా ఉండేలా దీవించు తల్లి అంటూ భక్తులు ఆ తల్లిని వేడుకున్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధ వారం జిల్లా కేంద్రంలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి వార్డు, లేబర్ రూమ్, ప్లేట్ లెట్ మిషన్, ఐసీయు, జనరల్ వార్డులను పరిశీలించి వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైరల్ జ్వరాలతో ఆసుపత్రికి వస్తున్న వ్యాధి గ్రస్థుల గురించి వైద్యులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు అందుబాటులో ఉండాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా లాంటి ప్రమాదకర జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ కావలసిన మందులను, విష సర్పాల కాటుకు, కుక్క కాటుకు కావలసిన వాక్సిన్లు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబ ాటులో ఉంచుకోవాలని కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడవటంచ నర్సింహుని దర్శించుకున్న ఎమ్మెల్యే గండ్ర

**రేగొండ, ఆగష్టు 14(జనం సాక్షి)**మండలంలోని సుప్రసిద్ధ దేవాలయం శ్రీ కొడవటాంచ లక్ష్మీ నరసింహస్వామి వారిని బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దర్శించు కున్నారు. ఆలయ ఈవో ఎస్ మహేష్ శ్రీ స్వామివారి శేష వస్త్రంతో ఎమ్మెల్యేను సత్కరించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ ఆలయ సిబ్బంది కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్లు అందజేత

**ధర్మసాగర్ ఆగస్టు 14 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి దరఖాస్తు మేరకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ సహాయంతో వారి యొక్క మొబైల్ ఫోన్ల ఆచూకీ తెలుసుకొని ధర్మసాగర్ ఇన్స్పెక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్ బాధితులకు అప్పగించారు మొబైల్ ఫోన్లు తిరిగి దొరకడంతో సిఐ ప్రవీణ్ పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేశారు

# కెనాల్ నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్



**భీమదేవరపల్లిఆగస్టు14(జనం సాక్షి)** ఖరీఫ్ కోసం నెల రోజుల నుంచే రైతులు పోలాలు సిద్ధం చేసుకున్నారు.కానీ సకాలంలో నీరు విడుదల చేయకపోవడంతో రైతున్నలు ఆందోళన వ్యక్తిం చేస్తున్నారుని పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నమ్ముకొని మండలంలోని చుట్టు పక్కల గ్రామాలలో రైతులు నార్లు పోసికొని దాదాపు 45 రోజులు అవుతుంది.నార్లు ముదిరిపోయినయ్.ఇప్పటికైనా ధర్మ సాగర్ రిజర్వాయర్ నార్త్ కెనాల్ నీరు విడుదల చేసినట్లుయితే రైతులు నార్లు వేసుకుంటారుని అన్నారు.అంతేకాకుండా కాపాడుకుంటారు. కాబట్టి వెంటనే దేవాదుల కెనాల్ నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

# పర్వతగిరి ఇన్స్పెక్టర్గా రాజగోపాల్ బాధ్యతల స్వీకరణ

**పర్వతగిరి, ఆగస్టు 14 (జనం సాక్షి)** వరంగల్ జిల్లా పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బి రాజగోపాల్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సిఐ శ్రీనివాస్ సస్పెండ్ కావడంతో... అతని స్థానంలో రాజగోపాల్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో పాత ఖమ్మం జిల్లా కొత్తగూడెం ,చర్ల, బయ్యారం, ఇల్లందు తదితర ప్రాంతాల్లో పనిచేసే, వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

## కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపిన ఉద్యోగులు

### డిప్యూటేషన్ పై కార్పొరేషన్ లో సిబ్బంది కొనసాగింపు పై హర్షం



**వరంగల్ ఎంజీఎం ఆగష్టు 14 (జనంసాక్షి):** బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే ను కార్పొరేషన్ కు చెందిన 26 మంది ఉద్యోగులు సిబ్బంది బుధవారం ప్రధాన కార్యాలయం లో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి ధన్యవాదాలు తెలియజేశారు. నాల్గవ తరగతి ఉద్యోగులైనా తమను పరకాల మునిసిపాలిటికి బదిలీ చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని వృత్తి రీత్యా నాల్గవ శ్రేణికి చెందిన తమ విధి నిర్వహణ ఉదయమే ప్రారంభం అవుతుందని సకాలం లో అక్కడికి చేరుకొని విధులు నిర్వహించడం కత్తి మీద సామే నని తమ సమస్యలను కమీషనర్ అదనపు కమీషనర్ లకు తెలియజేయడం జరిగిన నేపద్యం లో స్పందించి డిప్యూటేషన్ పైన తిరిగి బల్దియా లో నియామకం చేయడం పట్ల కమీషనర్ కు వారు ధన్యవా దాలు తెలియజేశారు. అనంతరం తమ పునర్నియామకానికి సహకరించిన అదనపు కమీషనర్ ను సిబ్బంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బొట్ల బిక్షపతి మాదిగ, మున్సిపల్ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు ఏల్పుల ధర్మ రాజు, వేల్పులసారంగపాణి, జెఏసి వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్, మోరే రమేష్ టీఎం ఈడబ్ల్యూఏమున్నంగి రఘు, వై మూర్తి రాజు, బొక్క ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్ట్ 14 , ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రం లోని ఫ్లైఓవర్ కింద నూతనంగా నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యుడు కడియం శ్రీహరి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్, శివునిపల్లి గ్రామాల కు మధ్యలో ఉన్న స్థలాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించి, హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ ఐ రవీందర్, గ్రామపంచాయతీ ఈవో సత్యనారాయణ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## మారుపాక రంజిత్ వారి కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**భీమదేవరపల్లి:ఆగస్టు14(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో బుధవారం ఇటీవల మృతి చెందిన మారుపాక రంజిత్ కుమార్,కుటుంబానికి యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అసెంబ్లీ అధ్యక్షులు గజ్జెల రమేష్, కాంగ్రెస్ యూత్ నాయకులు పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయ సహకారం అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జక్కుల అనిల్,బొల్లంపల్లి రాజు,అందె సాల్మన్,గుర్రం రాజేష్, సుమన్,పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన జర్నలిస్టులు



**మహదేవపూర్ ఆగస్ట్ 14 (జనం సాక్షి)** మృతి ని కుటుంబాన్ని పరా మర్శించిన మహాదేవపూర్ మం డల జర్నలిస్టులు. జయశం కర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ తూడిచెర్ల దుర్గయ్య .తండ్రి తూటి చర్ల పెద్ద లస్మయ్య గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బుధవారం దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారికుటుంబాని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. మహాదేవపూర్ సీనియర్ జర్నలిస్టు ప్రవీణ్ సార్ నేటి దాత్రి పత్రిక విలేకరి మిన్ను బాయ్ జనంసాక్షి రిపోర్టర్ రాజిరెడ్డి మెట్రో దేవేందర్ తెలుగు ప్రభ ఎషైతే సాంబయ్య . సీనియర్ జర్నలిస్టు సాటేపూరి అనిల్ 4 సైడ్ టివిన్యూస్ రాజు. ప్రజతంత్ర సాగర్ల రాజు నిజం న్యూస్ దేవుళ్ళపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో అలక్ష్యాన్ని సహించేది లేదు

### శానిటేషన్ తీరు పై సానిటరీ ఇన్స్పెక్టర్ల తో సమావేశం.. బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



**వరంగల్ ఎంజీఎం ఆగస్టు 14 (జనంసాక్షి)** పారిశుద్ధ్య నిర్వహణలో అలక్ష్యాన్ని సహించేది లేదని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో సానిటేషన్ నిర్వహణ తీరుపై సానిటరీ ఇన్స్పెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సంబంధిత అంశాలపై క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక పరిస్థితులకు సానిటరీ ఇన్స్పెక్టర్ లు చెప్పే సమాధానం పొంతనలేకుండ ఉందని అసంతృప్తి వ్యక్తం చేసిన కమీషనర్ శానిటరీ ఇన్స్పెక్టర్ లను రోజు వారి శానిటేషన్ ప్రణాళిక ను అడిగి తెలుసుకొన్న కమీషనర్ స్పందిస్తూ గతం లో విధులలో నిర్లక్ష్యం పట్ల వహిస్తే షోకాజ్ నోటీసులు మాత్రమే ఇవ్వడం జరిగిందని పని తీరు లో మార్పు రాకుంటే కఠిన చర్యలు తప్పవని క్షేత్ర స్థాయి లో చెత్త తరలింపు వాహనాల కదలికల మీద శానిటరీ ఇన్స్పెక్టర్లకు అవగాహన అవసరం అని జీ పి ఎస్ నిర్ధారణ జరిగిన తరువాతే జీతాల చెల్లింపు జరపాలని సి ఏం హెచ్ ఓ ను ఆదేశించారు.వాహనాలలో చెత్త తరలింపు క్రమం లో కవర్ కప్పి ఉంచటం లేదని నగర వ్యాప్తం గా రోడ్ లన్ని పరిశుభ్రం గా ఉండేలా చూడాలని శానిటరీ ఇన్స్పెక్టర్ లు వారికి కేటాయించిన డివిజన్ లలో శానిటేషన్ పక్కా గా జరగడానికి శానిటరీ ఇన్స్పెక్టర్ లు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సి ఎం హెచ్ ఓ ఆకస్మిక తనిఖీలు చేస్తూ శానిటేషన్ సమర్థవంతంగా జరిగేలా చూడాలని అనధికారికంగా చెత్తను వేసే వారికి జరిమానాలు విధించాలని ఉదయం 10 లోగా ప్రధాన రహదారుల రోడ్లన్నీ శుభ్రంగా ఉండాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సీ ఎం హెచ్ ఓ డా. రాజేష్ సూపర్వైజర్ నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు

## జన విజ్ఞాన వేదిక తెలంగాణ , భూపాలపల్లి జిల్లా శాఖ జిల్లా మహాసభ విజయవంతం




**రేగొండ,ఆగష్టు 14(జనం సాక్షి)** జన విజ్ఞాన వేదిక తెలంగాణ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 5వ జిల్లా మహాసభను బుధవారం రేగొండ మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ఆచార్యులు నిట్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమి పైన ఉన్న జీవజాలంలో మానవుడి మేధస్సు, విజ్ఞానం వలన ఇతర ప్రాణుల కంటే మెరుగైన జీవన విధానం సాగిస్తున్నాడని, ఇతర జీవులను తన ఆధీనంలో ఉంచుకొని భూమిపై నుండి అంతరిక్షంలోకివెళ్లి ప్రయోగాలు చేస్తున్నాడని, దీనికి కారణం చదువుకోవడం వలన విజ్ఞానం సంపాదించడమేనని తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణతో విజ్ఞానాన్ని పెంచుకుని భారత దేశంలో రాబోయే భావి భారత శాస్త్రవేత్తలుగా తయారు కావాలని కోరారు.చదివే క్రమంలో తను నేర్పుకున్న విజ్ఞాన అంశాలను నిత్యజీవితంలో అమలు చేయాలని, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచుకోవాలని కోరారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన వర్షాకాలంలో వచ్చే వ్యాధులు సోకకుండా ఎలా రక్షించుకోవచ్చో వివరించారు. ఇంటి చుట్టుపక్కల ఉండే గుంతలు, పాత వాటర్ ట్యాంకులు, కొబ్బరి బోండాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా నిర్వహించుకోవాలని సూచించారు. ఆహారం తీసుకునే ముందు, తప్పనిసరిగా సబ్బుతో చేతులను శుభ్రం చేసుకోవాలని, హ్యాండ్ వాష్ లోని స్టెప్స్ ప్రకారం ఎలా శుభ్రం చేసుకోవాలా చేసి చూపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి, ప్రధానోపాధ్యాయులు రంజిత్ కుమార్, ఒల్లాజి లక్ష్మణ్, ఎం.పి.డి ఓ ఆంజనేయులు విజ్ఞాన వేదిక సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ వేల్పుల రాజు, జిల్లా కోశాధికారి బొట్ల కుమార్, నరసింగం, బొట్ల సాంబయ్య పాల్గొన్నారు.

## పరిశుద్ధ్యకర్మికులకు సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే



**కాగజ్ నగర్ ఆగస్టు 14( జనం సాక్షి )** మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించాలి సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుకాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట గత 21 రో జులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సంఘీ భావంగా దీక్షాశిబిరాన్ని సందర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పా ల్వాయి హరీష్ బాబు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రూ.4 కోట్ల పెండింగ్ జీతాలు, మరియు బకాయిలు పేరుకుపోయాయని వెంటనే ఈ బకాయిలు చెల్లిం చాలని ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేయడం జరిగిందిఎమ్మెల్యే సిడిఎంఏ శ్రీ వి.పి గౌతమ్ ఐ.ఏ.ఎస్ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించడం జరిగింది.వెంటనే సమస్యను పరిష్కరించాలని వారిని కోరడం జరిగిందిలే నిపక్షంలో కార్మికులకు సంఘీభా వంగా తాము కూడా నిరాహార దీక్ష లో కూర్చు ంటామని హెచ్చరించడం జరిగిం దిఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీనివాస్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్, వెంకన్న, బిజేవైఎం మేడి కార్తీక్, ముత్తు అశోక్, శివ, కొండ తిరుపతి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



చిట్యాల ఆగస్టు 14( జనంసాక్షి) ప్రభుత్వ నిషేధిత రేషన్ బియ్యాన్ని అక్రమంగా డీసీఎం వాహనంలో తరలిస్తుండగా ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ప్రభాకర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం విశ్వాసనీయ సమాచారం మేరకు మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో తనిఖీలు నిర్వహించగా డీసీఎం వాహనంలో 80 క్వింటల పిడిఎస్ బియ్యం లభ్యం కాగా జూకల్ గ్రామానికి చెందిన కొడారి రవి, కొమ్ము రవి లను అదుపులో తీసుకొని 80 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు టస్క ఫోర్సు ఓఎస్డి ప్రభాకర్ రావు పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం : కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**మంగపేట ఆగస్ట్ 14(జనరాక్షి)**మండలంలోని మంగపేట, రాజుపేట పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు బుధవారం బారాస మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బారాస జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ మాజీ చైర్మన్ కోరిక గోవింద నాయక్ లు కలిసి 13 మందికి రెండు లక్షల ముప్పై నాలుగు వేల రూపాయలను లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా బారాస జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలు తెలంగాణ ప్రజలు నమ్మరు అని వారు అన్నారు. బారాస పార్టీ ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలాగా కాపాడుకుంటుందని వారికి ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఏ కార్యకర్త కూడా అధైర్న పడవద్దని వారు అన్నారు.రాబోయే కాలంలో బారాస పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, రైతు సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, రైతు సహకార సంఘం డైరెక్టర్ సిద్దశెట్టి లక్ష్మణ్ రావు ,జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,కుర్బన్ ఆలీ, చిల్కమరి రాజేందర్, కర్రీ శ్యాంబాబు, మహిళా మండల అధ్యక్షురాలు,గోస్కుల లక్ష్మి, పార్వతి,గ్రామ కమిటీ అధ్యక్షులు,నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్,రావుల రమణ, రొడ్డ సుదర్శన్,చదలవాడ సాంబశివరావు, రూప భద్రయ్య, మైనార్టీ మండల అధ్యక్షులు ఆఫ్జల్ ,పార్టీ శ్రేణులు, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో, అయూబ్, అన్వర్,రవీందర్, నాగేశ్వరావు టోపీ,గంగుల శ్రీను,కర్రీ శ్రీను,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్,మూగల రాము,బియ్యని శ్రీను, వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# 50 లక్షల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**వరంగల్ ప్రతినిధి: ఆగస్టు 14 (జనం సాక్షి)**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వరంగల్ జిల్లా,దుగ్గొండి మండలం, గిర్నిబావి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబందించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబాలకు అందజేశారు బుధవారం సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో 50 లక్షల రూబీల చెక్కులను నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ యూత్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగే నర్సింగరావు ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య ,సీనియర్ నాయకులు అనుముల రాజిరెడ్డి ,మట్ట రాజు ,ఆవుల నరసింహారెడ్డి ,బండారి ప్రకాష్ గారు ,మండల ఉపాధ్యక్షులు లోనె శ్రీనివాస్ ,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ ,బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ అధ్యక్షులు డ్యాగం శివాజీ ,మండల యూత్ వర్కింగ్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ ,సుకినె నాగరాజు ,మండల యూత్ నాయకులు అమ్మ రోహిత్ వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులతో పాటు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## కళాశాల విద్యార్థులకు తక్షణమే కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

**మహదేవపూర్: ఆగస్ట్ 14 (జనం సాక్షి).** సమస్యల వలయంలో మహదేపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉందని విద్యార్థులకు తక్షణమే కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని జూనియర్ కాలేజీ ముందు విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ భూపాల్ పల్లి జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు నిరసన కార్యక్రమము చేపట్టినారు. విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ఉన్నప్రభుత్వ జూనియర్ కళాశాల సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అనేకమైనటువంటి ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల సమస్యలన్నీ కండ్లముందు కనిపిస్తున్న పట్టించుకోనే అధికారులు లేరని ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోని విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలతో పాటువాష్ రూమ్స్ డ్రింకింగ్ వాటర్ కాలేజీ చుట్టూ కాంపౌండ్ వాల్ అదేవిధంగా క్లాస్ రూమ్స్ ఫాన్స్ లైట్స్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ ఆధ్వర్యంలో కాలేజీ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాలేజీ కమిటీ కార్యదర్శి ఆర్చిత్ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు సాయి రంజి రజిని రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 14 , (జనం సాక్షి ) :** మండలంలోని సముద్రాల గ్రామంలోని జిల్లా ప్రజా పరి షత్ ఉన్నత పాఠశాలను మాజీ ఉపముఖ్యమంత్రి, స్థా నిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంటగది, తరగతి గదులు పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు హాజరు పట్టిక, హాజరు శాతాన్ని ప్రధానోపాధ్యాయుడిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు శుచి శించా రు. సీజనల్ వ్యాధుల కాలం అయిన ందున పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలాచర్య లుతీసుకోవాలని అధికారు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెన్నం పుట్టిన రోజు వేడుకలు



**మహబూబాబాద్ బ్యూరో, ఆగష్టు 14 (జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా వారి పార్టీ కార్యకర్తలు, అభిమానులు నిర్వహించి తమ అభిమానాన్ని చాటారు. ఈ సంద`ర్భంగా సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరం లో సుమారు 150 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అలాగే అభిమానులు, కార్యకర్తలు నాయకులు ఎవరికి అవసరము వచ్చిన వెన్నంకి గుర్తుగా రక్తదానం చేయడానికి మేము ముందు ఉంటామని గుర్తు చేశారు. అలాగే శ్రీకాంత్ రెడ్డి నిర్వహించే ప్రజల సంక్షేమం కార్యక్రమాలకు, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ ముందు వరసలో నిలుచుంటామని తెలియచేశారు. తదనంతరం వారందరూ అభిమాన నాయకుని పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేసి తమ అభిమానాన్ని చాటారు. తదనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో యువసేన జిల్లా అధ్యక్షులుసామ రాజ వర్ధన్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి,టిపిసిసి మాజీ సభ్యులు చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నరసింగ శ్రీనివాస్,టౌన్ ఉపాధ్యక్షులు కాడారి శ్రీకాంత్ రెడ్డి, వివిధ యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# వాడ బలిజలను బీసీ ఏ లుగా గుర్తించాలి



**మంగపేట ఆగస్టు 14(జనం సాక్షి)**చేపల వేట ప్రధాన వృత్తి గా చేసుకొని జీవిస్తున్న వాడ బలిజలను బీసీ ఏ కులస్తులుగా గుర్తించి వారికి బీసీఏ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ వాడ బలిజ కులస్తులు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దర్ర దామోదర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ భైరి వీరస్వామికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దామోదర్ మాట్లాడుతూ గతంలో వాడబలిజలు బెస్త కులస్తులుగా గుర్తించబడి బీసీఏ సర్టిఫికెట్లు కూడా తీసుకున్నారని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడి చేపల వేటను ప్రధాన వృత్తిగా చేసుకొని జీవిస్తున్న వాడబలిజలను బీసీ ఏ లుగా గుర్తించి వారి అభివృద్ధికి బాటలు వేయాలని కోరాడు. ఈ కార్యక్రమంలో వాడ బలిజ సేవా సంఘం నాయకులు గౌరారపు రాంప్రసాద్ తోట తిరుపతి బొల్లె రాములు హనుమంతు బొల్లె శ్రీనివాస్ బద్ది రఘుబాబు పాపారావు గగ్గురి మహేష్ ఎర్రావుల రమేష్ గౌరయ్య రాజేష్ శ్రావణ్ భాను రఘు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వరలక్ష్మి వ్రతాలు



**టేకుమట్ల. ఆగస్టు14(జనంసాక్షి)** శ్రావణ మాస రెండవ శుక్రవారం రోజున సామూహిక వరలక్ష్మీ వ్రతాలు టేకుమట్ల మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ ఆలయ కమిటీ సభ్యులచే సామూహిక వరలక్ష్మి వ్రతాలు పూజలు నిర్వహించబడును,కావునా మహిళలు శుక్రవారం ఉదయం 9గంటలకు భక్తాం జనేయ స్వామి ఆలయానికి అధిక సంఖ్యలో విచ్చేసి వరలక్ష్మి అమ్మవారి యొక్క వ్రతాన్ని ఆచరించి తీర్థ ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము. కావున మొదట 108 మందికి అమ్మవారి ప్రతిమలు లేని మహిళలకు ప్రతిమాలు ఉచితంగా ఇవ్వబడును అని తెలియజేశారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర



**టేకుమట్ల. ఆగష్టు14(జనంసాక్షి)** మండలం కేంద్రంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర ర్యాలీని స్కూల్ విద్యార్థులతో కలిసి బిజెపి మండల అధ్యక్షులు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యదర్శి బట్టు రవి హాజరైనారు. అనంతరం రామకృష్ణపూర్ (టి) గ్రామంలోని శాంతినికేతన్ స్కూల్ దగ్గర నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని కుల మత ప్రజలు కలిసి మెలిసి ఉండాలని దేశ అభివృద్ధిలో అందరి సహకారం ఉండాలని దేశ శ్రేయస్సు ముఖ్యం అని ప్రతి ఇంటి పైన జాతీయ జండా పెట్టుకొని మూడు రంగుల జెండాను ప్రతీ ఒక్కరికి తెలిసేలా ముందుకు తీసుకొని పోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు. బిజెపి మండల నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కంప్యూటర్స్ లో ఉచిత కంప్యూటర్ శిక్షణ



**వరంగల్, ఆగస్టు 14 (జనం సాక్షి)** భారత స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ నగరంలోని జెపిఎన్ రోడ్ డాల్ఫిన్ హెూటల్ వీధి లోని విద్యార్థి కంప్యూటర్స్ లో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధ వారం విలేకరులతో మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్ర మంలో భాగంగా మొదటి 200 మంది పేద విద్యార్థులకు ఉచిత ట్రైనింగ్ ఇవ్వడంతో పాటు మెరిట్ స్టూడెంట్స్ కి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలనివారు కోరుతున్నారు. మిగతా వివరాలకు9 29 507070 7నెంబరో ఫ్నోసంప్రదించగలరసంప్రదించ వచ్చునని తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల



**మంగపేట ఆగస్టు 14(జనంసాక్షి)**శ్రావణమాసం ముత్యాలమ్మ భోనాలను మంగపేట లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పసుపు, కుంకుమ, వేప రిల్లలతో బోనాలను అంకరించి మహిళలు ,శివశత్తులు తలపై ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో కుటుంబ సమేతంగా గ్రామంలోని శివాలయం గుడి వద్ద నుండి బొడ్రాయి సెంటర్ వరకు భారీగా ర్యాలిని నిర్వహిస్తూ ముత్యాలమ్మగుడి వద్ద కు చేరుకుని బోనాలు సమర్పించి ముత్యాలమ్మ, పోతురాజులకు కొత్త బట్టలను సమర్పించి తమ కుటుంబం చల్లగా ఉండాలని కోరుకున్నా రు. పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని, గ్రామంలోని ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలంటూ వేడుకున్నారు. కార్యక్రమంలో శివసత్తు సంఘం మండల అధ్యక్షుడు మానుపెల్లి వేణు, హరీష్, మహిళలు పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యంగా ఉండాలి




**కాగజ్ నగర్ రూరల్: ఆగష్టు 14(జనం సాక్షి)** విద్యార్థులు, యువత ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం పురోగతి సాధిస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు డా. శివదర్శన్ పేంర్కొన్నారు. బుధవారం కాగజ్నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యురెన్స్ విభాగం (ఐక్యుఎసి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆరోగ్యం-పరిశుభ్రత అంశంపై ఆయన ప్రసంగిం చారు. విద్యార్థి దశనుండే నిత్యం వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత లేకపోవడం వలన చాలా రకాల వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. విద్యార్థులు ధూమపానం, మద్యపానం మొదలగు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మినరసింహం,వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీదేవి,అకడమిక్ కో ఆర్డినేటర్ డి. జనార్ధన్, అధ్యాపకులు ఎం. రాజేశ్వర్,వెంకటేశ్వర్లు సంతోష్,మహేశ్ పాల్గొన్నారు.

## కురవి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీష్

**మహబూబాబాద్ బ్యూరో, ఆగష్టు 14(జనం సాక్షి):**మహబూబాబాద్ జిల్లా కురవి మండల ఎస్ఐ గా గంద్రాతి సతీష్ బాధ్యతలు స్వీకరించారు. రెండు రోజుల క్రితం జరిగిన సాధారణ బదిలలో భాగంగా నర్సింహులపేట పోలీస్ స్టేషన్ నుండి బదిలీపై కురవి ఎస్ఐగా వచ్చారు.

## సాక్షులను బెదిరించిన కేసులో ఒకరు అరెస్ట్



**వెంకటాపూర్(రామప్ప)ఆగస్టు14(జనంసాక్షి):-** వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన మొగుళ్ళ భద్రయ్య పై జరిగిన హత్యాయత్నం కేసులో ఉన్న సాక్షులను బెదిరించిన కేసులో అదే గ్రామానికి బొచ్చు సమ్మయ్య ను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం పోలీస్ స్టేషన్ లో విలేకరుల తో మాట్లాడారు.. చట్టపరమైన కేసుల్లో భాగస్వామ్యం అయినా సాక్షులను బెదిరించిన, ప్రలోబాలకు గురిచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్ ఐ హెచ్చరించారు. వెంకటాపూర్ మండలం లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కావద్దని, అలా మరల జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లు జరిగిన కఠిన చర్యలు తీసుకోకతప్పదని ఎస్ఐ సతీష్ హెచ్చరించారు.

## విభజన గాయాలు దేశాన్ని నేటికి వెంటాడుతూనే ఉన్నాయి

### ఎంపీ గొడం నగేష్




కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనంసాక్షి) దేశ విభజన గాయాలు నేటికీ దేశాన్ని వెంటాడుతూనే ఉన్నాయని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు జి నాగేష్ అన్నారు. బుధవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1947లో జరిగిన దేశ విభజన పారదర్శకంగా జరగలేదని అన్నారు. నాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ వల్ల దేశం అస్థిరంగా, ఉగ్రవాదంతో ఆర్థిక వ్యవస్థ కుంటూ పడిందని అన్నారు. బంగ్లాదేశ్ విభజన 1971 జరిగిన ఫలితంగా నేడు బంగ్లాదేశ్లో మైనారిటీ వర్గంగా ఉన్న హిందువులపై దాడులు అరాచకాలు హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ తో పాటు బంగ్లాదేశ్ ను తిరిగి భారతలో విలినం చేసుకుంటే సువిశాల అఖండ భారతావని సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు, బిజెపి నాయకులు అరిగేల నాగేశ్వరరావు, కొంగ సత్యనారాయణ, చాపిడి సత్యనారాయణ, వీరభద్ర చారి తదితరులు పాల్గొన్నారు.


## భావి జీవితానికి విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి: ఆగస్టు 14 (జనం సాక్షి)** విద్యార్థులు బావి జీవితానికి ఉన్నత లక్ష్యాన్ని ఎంచకుని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. బుధవారం జి డబ్లుఎంసి 16వ డివిజన్ పరిధి లోని ధర్మారం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో దాత ప్రొఫెసర్గాదే దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాటర్ ప్లాంట్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని వాటిని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలన్నారు. విద్యార్థులు తమకు ఎంతటి కష్టం ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ లక్ష్యం వైపు ముందుకు సాగాలన్నారు. అనుకున్నది సాధించేంత వరకు విశ్రమించకూడదని సూచించారు. భవిష్యత్లో పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థిని షాఫిక సమ్రిన్ చేసిన భారత నాట్య నృత్యాన్ని చూసి అభినందించి బహుమతిని అందజేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఉపాధ్యాయుల శిక్షణలో తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అంకితభావంతో చదివి పాఠశాలకు పేరు తేవాలని సూచించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని,పాఠశాలకు అవసరమైన గ్రౌండ్ ఏర్పాటుకు కూడా సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి వెంటనే మంజూరు చేస్తానని తెలిపారు. అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి తనిఖీ చేశారు. ధర్మారంలోని ప్రాథమిక పాఠశాలను మరియు అంగన్వాడి సెంటర్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్లో వసతులు కల్పించాలి



**చిట్యాల ఆగస్టు 14 (జనంసాక్షి)** సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించాలని సిపిఐఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్ అన్నారు . ఈ మేరకు బుధవారం మండలకేంద్రంలోలోని బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను సందర్శించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్లో కనీస వసతులు కరువైనవని, స్నానం చేసే గదులకు డోర్లు లేవని చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి.,ఇంచార్జ్ వార్డెన్ ను కేటాయించడం వల్ల ఒకే వార్డెన్ మూడు హాస్టల్ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. తక్షణమే పర్మినెంట్ వార్డెన్ ను కేటాయించి మెరుగైన సదుపాయాలను హాస్టల్ విద్యార్థులకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం జిల్లా ఇన్చార్జ్ చేరిపెల్లి విజయ్ పాల్గొన్నారు.

## వెండి విఘ్నేశ్వర స్వామి విగ్రహం అందజేత

**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 14 , (జనం సాక్షి ) :** డివిజన్ కేంద్రంలోని మర్రి చెట్టు శివాలయంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఇంచార్జి కొలిపాక సతీష్ సునీత దంపతులు వారి కుమారుడు ఈశ్వర్ ప్రసాద్ తో కలిసి బుధవారం శ్రావణ మాసం సందర్భంగా శివాలయం పూజారి రామలింగయ్య శర్మకి వెండి తో చేసిన విఘ్నేశ్వర స్వామి విగ్రహం అందజేయడం జరిగింది. అంతరం శ్రావణమాసం సందర్భంగా సతీష్ సునీత దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన చల్లా సుధీర్ రెడ్డి

**స్టేషన్ ఘన్పూర్ , ఆగస్టు 14 , (జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలోని 9 వ వార్డు లో అక్కనపల్లి వెంకటయ్య మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘన్పూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి బుధవారం మృతుడి కుటుం బాన్ని పరామర్శించి, అనంతరం కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెతి రామచంద్ర రెడ్డి,అక్క నపల్లి వెంకటయ్య, అక్కనపల్లి సత్తయ్య ,అక్కనపల్లి యాదయ్య, అక్కనపల్లి బలరాం,యూత్ నాయకులు కుంబోజు గౌరెష్, , అక్కనపల్లి మహేష్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం గ్రామంలో పోచమ్మ తల్లి బోనాలు

**తొర్రూరు రూరల్ - ఆగష్టు 14(జనం సాక్షి)**అమ్మాపురం గ్రామంలో అమ్మవార్ల దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనిఅమ్మాపురం గ్రామంలో పోచమ్మ తల్లి దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసం బుధవారం కావడంతో గ్రామ దేవతలకు ఆయా గ్రామాల్లో ఇంటికి ఒక్క బోనం చొప్పున మహిళలు తీసుకవచ్చి గ్రామస్థులందరూ ఒక్క చోట కలిసి బోనాలను ఊరేగింపుగా పోతరాజు వేషధారణలో గ్రామ దేవతల వద్దకు తీసుకవచ్చి దేవతామూర్తులకు ప్రాసాదాలు, చీర జాకెట్ టెంకాయ, పసుపు కుంకుమ పూలు, సమర్పించి, కోళ్లతో మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతోఎలాంటి రోగాలు రాకుండా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని.. పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని , గ్రామంలో ఎలాంటి రోగాలురాకుండాచూడాలని వేడుకున్నారు..